ప్రతి గ్రామానికీ టెలికాం సేవలు

ఆసిఫాబాద్ టౌన్, నవంబర్ 8 :జిల్లాలోని ప్రతి గ్రామానికీ టెలికాం సేవలు అందేలా అధికారుల సమన్వయంతో కృషిచేస్తామని కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ దోత్రే అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శుక్రవారం అదనపు కలెక్టర్ దీపక్ తివారి, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, తెలంగాణ టెలికాం సర్కిల్ జాయింట్ సీసీఏసీఎం సంపత్‌తో కలిసి బీఎస్ఎన్ఎల్, టీ ఫైబర్, ఎయిర్ టెల్, జియో నెట్‌వర్క్ ప్రతినిధులు, విద్యుత్, మిషన్ భగీరథ, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. టెలికాం సేవలు అందని గ్రామాల్లో వెంటనే టవర్ నిర్మాణాలు పూర్తిచేసి, సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పథకాలు, పీడీఎస్ బియ్యం, ఆసరా పింఛన్లు, ఉపాధి హామీ కూలీల వేతనాలు అందించడంలో ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో టెలికాం అధికారులు ఇంటర్‌నెట్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. తెలంగాణ టెలికాం సర్కిల్ జాయింట్ సీసీఏ సీఎం సంపత్ మాట్లాడుతూ.. ప్రతి గ్రామ పంచాయతీ ఆవాస ప్రాంతాల్లో టీ ఫైబర్ ద్వారా సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని, ప్రైవేట్ నెట్‌వర్క్ ఎయిర్ టెల్, జియో సంస్థల వారి సమన్వయంతో ప్రతి గ్రామంలో టెలికాం సేవలు అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో టెలికాం సంస్థల ప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.


ఆసిఫాబాద్ టౌన్ : మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేశ్ దోత్రే

గోండ్ రత్న అవార్డు గ్రహీతకు బ్యాటరీ ట్రైసైకిల్ అందజేత

సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, గోండ్ రత్న అవార్డు గ్రహీత సిడాం అర్జు పటేల్‌కు కలెక్టర్ ఫండ్ నుంచి రూ.50 విలువగల బ్యాటరీ ట్రై సైకిల్‌ను అదనపు కలెక్టర్, కాగజ్‌నగర్ సబ్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్‌తో కలిసి కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అందజేశారు. ఎఫ్ఆర్వో రవి కుమార్, అధికారులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోలు ప్రక్రియ ప్రారంభం

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, నవంబర్ 8 : జిల్లాలో వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో పత్తి కొనుగోలు ప్రక్రియ ప్రారంభించినట్లు కలెక్టర్ తెలిపారు. ఆసిఫాబాద్‌లో గల కేవీపీ అగ్రోటిక్ జిన్నింగ్ మిల్లు, కొండపల్లిలోని గౌరీనాథ్ వైట్ గోల్డ్ జిన్నింగ్ మిల్లులో అదనపు కలెక్టర్, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్, జిల్లా మార్కెటింగ్ అధికారి అశోక్ అహ్మద్‌తో కలిసి పత్తి కొనుగోలు ప్రక్రియను ప్రారంభించారు. రైతులు పత్తి పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే సమయంలో నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి ఇర్ఫాన్ అహ్మద్, సీపీవోలు, జిన్నింగ్ మిల్లుల యజమానులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ యూత్ కమిటీ


కమిటీకి బీఆర్ఎస్ కండువాలు కప్పుతున్న మండలాధ్యక్షుడు శ్రీనివాస్

పెంచికలపేట్, నవంబర్ 8 : బీఆర్ఎస్ పార్టీ సిర్పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి, రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో శుక్రవారం తాలూకా కన్వీనర్ కాశీపాక రాజు, మండలాధ్యక్షుడు బిట్టు శ్రీనివాస్ ఆధ్వర్యంలో యూత్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా బండి మహేశ్, ఉపాధ్యక్షులుగా రాజవర్ధన్, సురేశ్, శేఖర్, సెక్రటరీగా నాయిని సాయి, సభ్యులు ఎన్నికయ్యారు. మండలాధ్యక్షుడు మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అలాగే కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రజలకు అందించకుండా చూస్తున్నదని, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుల ఆదేశాల మేరకు ఎప్పుడూ ఖండిస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకుల, యువకులు పాల్గొన్నారు.

ప్రజలకు జవాబుదారీగా వ్యవహరించాలి

హాజీపూర్, నవంబర్ 8 : వివిధ పనుల నిమిత్తం తహసీల్ కార్యాలయానికి వచ్చే ప్రజలకు జవాబుదారీగా విధులు నిర్వహించాలని మంచిర్యాల ఆర్డీవో గూడూరు శ్రీనివాస్ రావ్ అన్నారు. హాజీపూర్ తహసీల్ కార్యాలయాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. కార్యాలయంలో ధరణికి సంబంధించిన దరఖాస్తులతో పాటు, ఏ పనులనూ పెండింగ్‌లో ఉంచరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ హరిత, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ప్రభుతో పాటు, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

లక్షెట్టిపేట, నవంబర్ 8 : ప్రతీ వారం నిర్వహించే ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులను తక్షణమే పరిశీలించి, పరిష్కారం చేసే దిశగా కృషిచేయాలని ఆర్డీవో శ్రీనివాస్‌రావు అన్నారు. లక్షెట్టిపేట తహసీల్ కార్యాలయాన్ని సందర్శించారు. ధరణి పెండింగ్ పనులు, పట్టాభద్రుల ఓటరు ప్రక్రియను పూర్తిచేయాలని, మీ సేవా ద్వారా వచ్చే అప్లికేషన్స్ పెండింగ్‌లో ఉంచకూడదన్నారు. రికార్డులను పరిశీలించిన ఆయన, తహసీల్దార్ దిలీప్ కుమార్‌కు పలు సలహాలు సూచనలు అందించారు.

గిరిజన క్రీడోత్సవాల్లో మెరిసిన విద్యార్థులు

ఆసిఫాబాద్ టౌన్, నవంబర్ 8 : ఉట్నూర్‌లో 5 నుంచి 7వ తేదీ వరకు జరిగిన రాష్ట్రస్థాయి గిరిజన క్రీడోత్సవాల్లో ఉట్నూర్-2 జోన్-4కు సంబంధించిన కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లా క్రీడాకారులు పతకాలు సాధించారని జిల్లా గిరిజన క్రీడల అధికారి మీనారెడ్డి తెలిపారు. అథ్లెటిక్స్‌లో 12 బంగారు, 10 వెండి, 5 కాంస్య పతకాలతో బాలికల ఓవరాల్ చాంపియన్‌షిప్ సాధించారని వివరించారు. ఖోఖో అండర్-14, 17 బాలికల విభాగంలో విజేతగా నిలవడంతో పాటు, బాలుర విభాగంలో మూడో స్థానంలో నిలిచారని తెలిపారు. వాలీబాల్ అండర్-17లో విజేతగా నిలిచారని, టెన్నికాయిట్‌లో బాలురు మొదటి స్థానం సాధించగా, బాలికలు ద్వితీయ స్థానంలో నిలిచారని వివరించారు. క్యారమ్స్, చెస్‌లో రన్నర్‌గా నిలిచారని తెలిపారు. గెలిచిన విద్యార్థులను వారికి శిక్షణ ఇచ్చిన శిక్షకులను జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రమాదేవితో పాటు ఇతర అధికారులు అభినందించారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

వేమనపల్లి, నవంబర్ 8 : వేమనపల్లి ప్రాణహిత పుష్కరఘాట్ నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను శుక్రవారం సాయంత్రం పట్టుకున్నట్లు నీల్వాయి ఎస్ఐ శ్యామ్‌పటేల్ తెలిపారు. ఇసుక తరలిస్తున్నారనే సమాచారం దాడి చేసి, ట్రాక్టర్‌ను పట్టుకున్నామని పేర్కొన్నారు. ట్రాక్టర్ సీజ్ చేయడంతో పాటు, డ్రైవర్ దండెర కిష్టయ్య, ఓనర్ కంపెల సత్యంపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

జాతీయ గణిత సదస్సుకు కాసిపేట ఉపాధ్యాయుడు

కాసం సంతోష్

కాసిపేట, నవంబర్ 8 : ఎన్‌సీఈఆర్టీ జాతీయ గణిత సదస్సుకు కాసిపేట జడ్పీహెచ్ఎస్‌కు చెందిన గణిత ఉపాధ్యాయుడు కాసం సంతోష్ ఎంపికైనట్లు హెచ్ఎం మామిడిపల్లి సాంబమూర్తి శుక్రవారం తెలిపారు. ఎస్‌సీఈఆర్టీలో స్టేట్ రిసోర్స్ గ్రూప్‌గా పని చేస్తున్న కాసం సంతోష్.. తన అధ్యయనంలో మైలురాయి సాధించారని పేర్కొన్నారు. ఖర్చు లేకుండా గణిత ప్రయోగశాల కార్యక్రమాల ద్వారా సెకండరీ స్థాయి విద్యార్థుల జ్యామితి అభ్యాసన ప్రగతిపై ప్రభావం అనే పరిశోధనా వ్యాసం, ప్రతిష్ఠాత్మకమైన ఎన్‌సీఈఆర్టీ జాతీయ గణిత విద్య సదస్సు కోసం ఎంపికైంది. గణిత దినోత్సవం సందర్భంగా న్యూ ఢిల్లీలో డిసెంబర్ 21 నుంచి 22వ తేదీ వరకు ఎన్‌సీఈఆర్టీలో నిర్వహించనున్నారు. హైదరాబాద్ ఎస్‌సీఈఆర్టీ ఆధ్వర్యంలో గణిత విద్య కోసం రాష్ట్ర రిసోర్స్ వ్యక్తిగా సంతోష్ ఉన్నత సేవలను అందిస్తున్నారు. ఆయన సేవలు ఉపాధ్యాయ శిక్షణ, పాఠ్యాంశాల రూపకల్పన, వినూత్న గణిత ప్రయోగశాల కార్యకలాపాలు, మూల్యాంకన నమూనాల రూపకల్పన వంటి రంగాల్లో విస్తరించి ఉన్నాయి. ఈ ప్రక్రియలో ఆయన చేసిన వినూత్న ప్రయోగాలు, నమూనాలను గుర్తించి, ఎన్‌సీఈఆర్టీ 2022, 2023ల్లో ఎన్‌సీఈఆర్టీలోనని జతీయ గణిత ప్రయోగశాల కార్యకలాపాల పునరుద్ధరణ బృంద సభ్యుడిగా ఎంపిక చేసింది. సంతోష్‌ను డీఈవో యాదయ్య, విద్యా పర్యవేక్షణాధికారి సత్యనారాయణ మూర్తి, కాసిపేట ఎంఈవో వెంకటేశ్వర స్వామి, ఉపాధ్యాయులు అభినందించారు.

సర్వే సమర్థవంతంగా నిర్వహించాలి

బెల్లంపల్లి/మందమర్రి రూరల్/తాండూర్/లక్షెట్టిపేట/కాసిపేట/ సిర్పూర్(టీ)/దండేపల్లి/కోటపల్లి, నవంబర్ 8 : సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని మంచిర్యాల కలెక్టర్ కుమార్‌దీపక్ తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని 1, 6, 21 వార్డులు, మండలంలోని తాళ్లగురిజాలలో శుక్రవారం కొనసాగుతున్న సమగ్ర సర్వేను ఆర్డీవో హరికృష్ణ, డీపీవో వెంకటేశ్వర్‌రావుతో కలిసి పరిశీలించారు. సర్వేలో భాగంగా ముందుగా ఇండ్ల సర్వే పూర్తి చేసి, గుర్తించబడిన ఇండ్లకు స్టిక్కర్లు అతికించినట్లు వెల్లడించారు. శుక్రవారం నుంచి గుర్తించిన ఇండ్లలో సర్వే ప్రారంభించినట్లు చెప్పారు. మందమర్రి మండలంలోని పులిమడుగు గ్రామంలో సమగ్ర సర్వే కార్యక్రమంలో మంచిర్యాల డీపీవో వెంకటేశ్వర్ రావు పాల్గొన్నారు. అలసత్వం లేకుండా పకడ్బందీగా చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. ఎంపీవో ఆక్తర్ మోహయుద్దీన్, కార్యదర్శులు వీరేందర్, సురేశ్ పాల్గొన్నారు. తాండూర్‌లో ఎంపీడీవో పీ శ్రీనివాస్, బోయపల్లిలో ఎంపీవో అనిల్‌కుమార్ సర్వేను పరిశీలించారు. వారి వెంట ఏఎస్‌వో శ్రీనివాస్, ఎన్యూమరేటర్లు ఉన్నారు. లక్షెట్టిపేటలో సర్వేను మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవో సరోజ పరిశీలించారు. కాసిపేట ఎంపీడీవో కార్యాలయంలో ఆయా గ్రామ పంచాయతీలకు కేటాయించిన 73 మంది ఎన్యూమరేటర్లకు ఎంపీడీవో సత్యనారయణ సింగ్, ఎంపీవో షేక్ సఫ్దర్ అలీ ఫారాలను అందించారు. ఏఎస్‌వో అమరేందర్ రెడ్డి, సూపరింటెండెంట్ లక్ష్మయ్య, సీనియర్ సహాయకులు ఆకుల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. సిర్పూర్(టీ) మండలం లోనవెల్లిలో సర్వేపై ప్రజలకు ఎంపీడీవో సత్యనారాయణ అవగాహన కల్పించారు. దండేపల్లి ఎంపీడీవో కార్యాలయంలో ఆయా గ్రామాల ఎన్యుమరేటర్లకు ఎంపీడీవో ప్రసాద్, మాజీ ఎంపీపీ గడ్డం శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ ముత్యాల శ్రీనివాస్ సర్వే సామగ్రి అందజేశారు. కోటపల్లిలో సర్వే ప త్రాల కొరత ఏర్పడగ, ఒక్కో ఎన్యుమరేటర్‌కు 25 చొప్పు న పత్రాలను అందచేసి హుటాహుటిన సర్వేను ప్రారంభించారు. శుక్రవారం అధికారులను కలెక్టరేట్‌కు పిలిపించి, పంపిణీ చేశారు. అవసరమైన పత్రాలు పంపిణీ చేస్తే మండలకేంద్రంలోని కార్యాలయాల చుట్టూ పత్రాల కోసం తిరగాల్సిన పని ఉండదని ఎన్యుమరేటర్లు పేర్కొంటున్నారు. శుక్రవారం పత్రాలు సాయంత్రానికి పూర్తవగా, శనివారం మళ్లీ కార్యాలయాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని అంటున్నారు.

ఆసిఫాబాద్ టౌన్ : ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఇంటి వద్ద సర్వే నిర్వహిస్తున్న అధికారులు

ఎమ్మెల్యే ఇంటి వద్ద సర్వే..

ఆసిఫాబాద్ టౌన్, నవంబర్ 8 : ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఇంటి వద్ద అధికారులు సర్వే నిర్వహించారు. మొదటి దశలో ఇంటికి స్టిక్కరింగ్ చేశారు. ఈ క్రమంలో సర్వే నిర్వహిస్తున్న తీరును ఎమ్మెల్యే కోవ లక్ష్మి అధికారులను అడిగి తెలుసుకున్నారు. డీపీవో భిక్షపతి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, తహసీల్దార్ రోహిత్ దేశ్ పాండే, ఎంఈవో రాథోడ్ సుభాష్, సూపర్‌వైజర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సఫలం దిశగా చర్చలు

కాగజ్‌నగర్, నవంబర్ 8 : కాగజ్‌నగర్ పట్టణంలోని పేపర్ మిల్లు యాజమాన్యం, లారీ అసోసియేషన్ మధ్య కొనసాగుతున్న వివాదం కొలిక్కి వచ్చే దిశగా చర్చలు సాగుతున్నాయి. లారీ అసోసియేషన్ సమస్యలు పరిష్కరించేందుకు శుక్రవారం కాగజ్‌నగర్ పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలోని భవనంలో చర్చలు జరిగాయి. లారీ అసోసియేషన్ ప్రతినిధులతో పేపర్ మిల్లు యాజమాన్యం మధ్య దాదాపు 4 గంటల పాటు చర్చలు సాగాయి. ఇరు వర్గాలు ఓ మెట్టుదిగి చర్చలు సఫలం చేసే దిశగా చూస్తున్నట్లు సమాచారం. ఇందులో జిల్లా స్థాయి అధికారులు, పట్టణ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మంచిర్యాలటౌన్, నవంబర్ 8 : మంచిర్యాల పట్టణంలోని ఏసీసీలో గల 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9:30 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని మంచిర్యాల టౌన్-2 ఏఈ శ్రావణ్‌కుమార్ శుక్రవారం తెలిపారు. ఏసీసీ సబ్‌స్టేషన్ పరిధిలోకి వచ్చే ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

కన్నెపల్లి, నవంబర్ 8 : కన్నెపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 10:30 నుంచి 11:30 గంటల వరకు సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ రాయనర్సు శుక్రవారం తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

రెబ్బెన, నవంబర్ 8 : రెబ్బెన మండలంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ ఇమ్రాన్ ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

సీసీసీ నస్పూర్, నవంబర్ 8 : నస్పూర్ సబ్‌స్టేషన్‌లోని 33/11కేవీ మరమ్మతుల కారణంగా మున్సిపాలిటీలో ఉదయం ఉదయం 9 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

తాండూర్, నవంబర్ 8 : మండలంలోని తాండూర్, రేచిని సబ్ స్టేషన్లలో మరమ్మతుల కారణంగా బోయపల్లి, చౌటపల్లి, తాండూర్, ఐబీ, కొత్తపల్లి, రేపల్లెవాడ, మాదారం, కాసిపేట, చద్రపల్లి, ద్వారకాపూర్, అబ్బాపూర్, బెజ్జాల, నర్సాపూర్, రేచిని, అచ్చలాపూర్, గోపాల్‌నగర్, కొమ్ముగూడెం, అన్నారం గ్రామాల్లో ఉదయం 8:30 నుంచి 10:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ జాన్ ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

వేమనపల్లి, నవంబర్ 8 : నీల్వాయి సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా సబ్‌స్టేషన్ పరిధి గ్రామాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ ఉండదని వినియోగదారులు సహకరించాలని ఏఈ దీక్షిత్ తెలిపారు.

కాగజ్‌నగర్, నవంబర్ 8 : పట్టణంలోని సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని,వినియోగదారులు సహకరించాలని పట్టణ ఏఈ కమాలాకర్ తెలిపారు.

కాసిపేట, నవంబర్ 8 : కాసిపేట మండలంలోని కొండాపూర్ 33కేవీసబ్‌స్టేషన్ మరమ్మతుల కారణంగా ఉదయం 9:30 నుంచి 11 గంటల వరకు ఏఈ స్వర్ణ లత తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

మందమర్రి, నవంబర్ 8 : మందమర్రి మండలం అందుగులపేట 33/11కేవీ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా పట్టణంలోని జీఎం ఆఫీస్ ఏరియా, యాపల్, కేకే-2, ఊరు మందమర్రి, టోల్‌ప్లాజా, మార్కెట్, దీపక్‌నగర్, పాలచెట్టు, దొలలబంగ్లా, ఊరు రామకృష్ణాపూర్, ఖాళీ నగర్, పులిమడుగు, అందుగులపేట, కోటేశ్వర్‌రావుపల్లి, బొక్కలగుట్ట, నార్లాపూర్ గ్రామాల్లో ఉదయం 10 నుంచి 11:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

కెరమెరి, నవంబర్ 8 : కెరమెరి సబ్‌స్టేషన్‌లో మరమ్మతులతో పాటు, 33 కేవీ లైన్‌లో చెట్లు కొమ్మల తొలగింపు కారణంగా ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఇన్‌చార్జి ఏఈ రమేశ్ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

జైనూర్, నవంబర్ 8 : జైనూర్ 33/11కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా మండలంలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఇన్‌చార్జి ఏఈ ఆర్ సాయికృష్ణ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

సిర్పూర్(టీ), నవంబర్ 8 : సిర్పూర్(టీ) 33/11కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు మండలంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సిర్పూర్(టీ) ఏఈ తెలిపారు. మండల ప్రజలు సహకరించాలని కోరారు.

పారిశుధ్య కార్మికులకు ప్రమాద బీమా

మంచిర్యాలటౌన్, నవంబర్ 8 : మంచిర్యాల మున్సిపాల్ పారిశుధ్య కార్మికులతో పాటు, సిబ్బంది, ఉద్యోగులకు రూ.10 లక్షల ప్రమాద బీమా వర్తింపజేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ రావుల ఉప్పలయ్య తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం పారిశుధ్య కార్మికులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. 275 మంది కాంట్రాక్టు పారిశుధ్య కార్మికులు, 70 మంది పర్మినెంట్ కార్మికులు, మరో 100 మంది వరకు సిబ్బంది, ఉద్యోగులు ఉన్నారని, వీరందరికీ ప్రమాదబీమాను కల్పించాలని తనతోపాటు కౌన్సిలర్లు నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ఈ భీమా మొత్తాన్ని మున్సిపాలిటీ నుంచి చెల్లించనున్నట్లు పేర్కొన్నారు. కార్మిక సంఘాల నాయకులు సుదమల్ల హరికృష్ణ, దేవి సత్యం, సుదమల్ల అశోక్‌తేజ, కౌన్సిలర్లు నరేశ్, రాజు, బానేశ్ పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

తాండూర్, నవంబర్ 8 : తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పోలీసులు, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది పట్టుకున్నట్లు ఎస్ఐ కిరణ్‌కుమార్ తెలిపారు. బోయపల్లి బోర్డుకు చెందిన శ్రీనివాస్ ఆటోలో 3 క్వింటాళ్ల బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నాడనే సమాచారం మేరకు పట్టుకున్నట్లు పేర్కొన్నారు. ఆటోతో పాటు బియ్యాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

సీఎంపీఎఫ్ పెన్షన్ అదాలత్ సమావేశం

శ్రీరాంపూర్, నవంబర్ 8 : శ్రీరాంపూర్ జీఎం ఆఫీస్‌లో శుక్రవారం జీఎం లోతు వెంకట సూర్యనారాయణ ఆధ్వర్యంలో సీఎంపీఎఫ్ పెన్షన్ అదాలత్, కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీఎంపీఎఫ్ రీజినల్ కమిషనర్ హరి పహోరి, సీఎంపీఎఫ్ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. శ్రీరాంపూర్ ఏరియా ఉద్యోగులు, ప్రైవేట్ కాంట్రాక్టు ఉద్యోగులకు రావాల్సిన సీఎంపీఎఫ్, పెన్షన్ పేమెంట్ ఆర్డర్ కాపీలను వీలైనంత త్వరగా ఇవ్వాలన్నారు. అందుకు సంబంధించి అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం సీఎంపీఎఫ్ రీజినల్ కమిషనర్ హరి పహోరి మాట్లాడుతూ.. సింగరేణి, కాంట్రాక్టు ఉద్యోగులకు సంబంధించిన ప్రతీ అంశాన్ని, సమస్యలను పరిశీలించి, త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు. ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి వీరభద్రయ్య, ముస్కె సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కే బాజీసైదా, ఇన్‌చార్జి ఎస్‌వోటూ జీఎం శ్రీధర్ రావు, డీవైజీఎం అరవిందరావు, అకౌంట్స్ ఆఫీసర్ పద్మ, డీవైపీఎం దేవేందర్‌రెడ్డి, సీనియర్ పీవో కాంతారావు, సీఎంపీఎఫ్ సీనియర్ సెక్షన్ సెక్యూరిటీ అకౌంటెంట్ బీసీ చక్రవర్తి, అన్నిగనుల సీనియర్ పీవోలు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED HELPERS
jobs Apply Now!
★ హైదరాబాద్ నందు 5 స్టార్ హోటల్‌లో పని చేయుటకు "హెల్పర్లు" కావలెను. 12 గంటల డ్యూటీ, 18,000/- జీతం, రూమ్+ఫుడ్ ఫ్రీ. వయస్సు: 18-30 సం॥లు. No Consultency, Direct Job. Contact: 9885283513.
NT-335863_All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
బెల్లంపల్లి: 91827 77671, 91827 77677

గృహ ప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే

సిర్పూర్(యూ), నవంబర్ 8 : లింగాపూర్ మండల కేంద్రంలో మాజీ వైస్ ఎంపీపీ గౌరిబాయి-గణపత్ శుక్రవారం గృహ ప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. కాగా ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి పాల్గొని, దంపతులకు పట్టు వస్త్రాలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

'కార్మికులపై తప్పుడు ప్రచారం'

కాసిపేట, నవంబర్ 8 : మందమర్రి ఏరియాలోని కళ్యాణిఖని ఓపెన్ కాస్ట్‌లో తమపై ఇతర ప్రాంత కార్మికులు తప్పుడు ప్రచారాలు చేస్తూ కుట్రలు పన్నుతున్నారని, వీటిని సింగరేణి అధికారులు, కాంట్రాక్ట్ యాజమాన్యం నమ్మవద్దని ఓసీపీ భూ నిర్వాసిత కార్మికులు పేర్కొన్నారు. దుబ్బగూడెం హనుమాన్ దేవాలయం వద్ద శుక్రవారం దుబ్బగూడెం, లంబాడీతండా, ట్యాంక్ బస్తీ, సోమగూడెం, మందమర్రి, బెల్లంపల్లి ప్రాంతానికి చెందిన ఓపెన్ కాస్ట్ భూ నిర్వాసిత, స్థానిక కాంట్రాక్ట్ కార్మికులు సమావేశం నిర్వహించారు. కేకే ఓసీలో వోల్వో డ్రైవర్లుగా, బ్లాస్టింగ్ హెల్పర్లుగా, ఇతర విభాగాల్లో కాంట్రాక్ట్ కార్మికులుగా పని చేస్తున్నామన్నారు. ఇతర ప్రాంతాల నుంచి ఉపాధి రీత్యా(భూ నిర్వాసితులు కాకుండా) వివిధ విభాగాల్లో పని చేస్తున్న కార్మికులు కంపెనీకి అనవసరమైన డిమాండ్లు చేస్తూ యాజమాన్యం మీద దుర్భాషలాడుతున్నారని పేర్కొన్నారు. దీంతో కంపెనీ నడుపలేని పరిస్థితికి తీసుకువచ్చారని తెలిపారు. కళ్యాణిఖని ఓపెన్ కాస్ట్ భూ నిర్వాసిత కార్మికులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకం

నస్పూర్, నవంబర్ 8 : దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకమని పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ అన్నారు. జిల్లా కేంద్రంలోని బాలుర పాఠశాల మైదానంలో శుక్రవారం నిర్వహించిన జిల్లా యువజన ఉత్సవాలను ఆయన ప్రారంభించారు. జిల్లా క్రీడా శాఖ అధికారి కీర్తి రాజ్ వీరు, అధికారులు దుర్గాప్రసాద్, వినోద్‌కుమార్, పురుషోత్తంనాయక్, తిరుపతి, ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

మొబైల్ ల్యాబ్ ద్వారా ప్రయోజనం

కాగజ్‌నగర్, నవంబర్ 8 : మొబైల్ ల్యాబ్ ద్వారా విద్యార్థుల్లో సైన్స్‌పై ఆసక్తిని కలిగించి శాస్త్రీయ వైఖరులు గల పౌరులుగా తీర్చిదిద్దవచ్చని కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపా